అత్యుత్తమమైన రకము! చౌకధర
నిప్పు పెట్టెలు
నుంచి కమీషనుతో "స్టాండర్డు" మరియు "కాళా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది పేటెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE.

ఆంధ్రపత్రిక.

అమ్మకము
ఫ్యాన్సీ బిస్కెట్ - కైరో ఫ్రూట్ లలో అమెరికన్ సాల్టెడ్ బిస్కట్టులు అమ్మబడును. జాబులు ఇంగ్లీషులో వ్రాయగలరు.
Satya Charan Dutt, Manufacturer and dealer in Biscuits, Confectioneries & Stationeries, 99/3, Canning Street, Calcutta. Phone B. B. 5500.

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 WEDNESDAY 19th FEBRUARY 1947 No. 272 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

త్వరపడి ఏనిర్ణయానికి రావద్దని నెహ్రూకు పెథిక్ లారెన్స్ విజ్ఞప్తి

ఈవారమే బ్రిటిష్‌ప్రభుత్వం ఒక ప్రకటన చేసే సూచన

బ్రిటిష్‌వారు తటస్థవైఖరిని చూపుతారని ఢిల్లీవర్గాలఅభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: పండిట్ జవహర్లాల్ నెహ్రూ వ్రాసిన రెండు లేఖలకు జవాబుగా భారతదేశ కాంగ్రెస్కూ లార్డు పెథిక్‌లారెన్సు వద్దనుంచి నెహ్రూకు సమాధానం వచ్చిందని అనధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ లేఖలలో నెహ్రూ ఎత్తిన విషయాలపై బ్రిటిషు ప్రభుత్వం తన వైఖరిని త్వరలోనే ఒక ప్రకటన చేయగలదనీ, ఈ లోపుగా తొందరపడి ఉత్తరోత్తరా ఉపద్రవాలు రాకుండా ఉండేటట్లు చూడవలసిన బాధ్యతలకు వేటికీ దిగవద్దనీ భారతదేశ కాంగ్రెస్ పండిట్ నెహ్రూకు విజ్ఞప్తి చేశాడని అనుకుంటున్నారు. బ్రిటిషు ప్రభుత్వం తమ ప్రకటనలో తటస్థవైఖరి అవలంబిస్తుందని అనుకుంటున్నారు. అటు రాజ్యాంగ పరిషత్తు విషయంలోనూ ఇటు శాశ్వతిక ప్రభుత్వం విషయంలోనూ కూడా తాము కోర్కెలు కల్పించుకోమనీ, ఈ పక్షపు సంఘాలు తమతమ నిర్ణీత కార్యక్రమాలను యథావిధిగా కొనసాగించుకొని పోవడమే తమ అభిమతమనీ, బ్రిటిషు ప్రభుత్వం తమ ప్రకటనలో సూచించవచ్చునని పైన చెప్పిన అనధికారవర్గాలు భావిస్తున్నవి.

ఏ పి ఐ.

లండన్, ఫిబ్రవరి 17: రాజ్యాంగ పరిషత్తు విషయంలోనూ శాశ్వతిక ప్రభుత్వ విషయంలోనూ కాంగ్రెసు వారులకు ఏర్పడిన ప్రతిష్టంభన మీద బ్రిటిష్‌ప్రభుత్వం చేయనున్న ప్రకటనగురించి ఊహాగానం చేయవద్దని ఇక్కడి విషయజ్ఞులు గట్టిగా వారిస్తున్నారు.

కాంగ్రెసు ముస్లింలీగులకు ఏర్పడిన ప్రతిష్టంభన విషయమై అధికారిత్వాన్ని తాము ప్రకటనచేసేలోపుగా, అనవసరంగా తొందరపడి విషయదుర్గమ ఏదీ తీసుకోవద్దని బ్రిటిష్‌ప్రభుత్వం కాంగ్రెసుకు జ్ఞప్తిచేసినట్లు ఢిల్లీనుంచి వచ్చిన వార్తలు యొక్క పరిస్థితులగురించి ఇక్కడి బ్రిటిష్ అధికారవర్గాలు ఎటూ తేల్చి చెప్పకపోయినప్పటికిన్నీ, బ్రిటిష్‌ప్రభుత్వం భారతదేశం విషయమై అతిత్వరలోనే ప్రధానమంత్రి ప్రకటన ఒకటి చేయనున్నదని, లండన్ రాజకీయవర్గాలు విశ్వాసపూర్వకంగా నమ్మేస్తున్నవి. భారతదేశ కాంగ్రెస్ లార్డు పెథిక్ లారెన్సు కాంగ్రెసు నాయకులైన జవహర్లాల్ నెహ్రూకు తా మవలంబించదలచిన విధానంగురించి బ్రిటిష్‌ప్రభుత్వం త్వరలోనే ప్రకటన చేయగలదని తెలియజేసిఉంటాడనికూడా వీరి అభిప్రాయం; అయితే ఈ అంశంకూడా అధికారికత్వం ఇంకవరకూ నిర్ధారణ కాలేదు. కాంగ్రెసు నాయకులు వైస్రాయికి దీర్ఘమయిన లేఖలు వ్రాశారనీ, వీటిని వైస్రాయి బ్రిటిష్ ప్రభుత్వానికి అందజేశాడనీ, లోగడనే తెలిసింది. లీగు రాజ్యాంగపరిషత్తులో చేరనిరాకరించిందికనక, శాశ్వతిక ప్రభుత్వంలో ముస్లింలీగుసభ్యులు లుండడం భావ్యంకాదనీ, ముస్లింలీగు వైఖరి అపంగతంగా ఉన్నదనీ, ఒక లేఖలో కాంగ్రెసు వారు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ విషయమై ముస్లింలీగువారు వ్రాసిన లేఖకూడా వైస్రాయి బ్రిటిషుప్రభుత్వానికి అందజేశాడు.

భారతదేశంలోని రెండు పెద్ద పార్టీలు వ్రాసిన ఈ లేఖలను, భారతదేశ కార్యదర్శులనూ, భారతదేశ పరిస్థితులను నూత్నంగా పరిశీలిస్తున్న ఇతర మంత్రి

(2-వ పేజీ చూడుడు)

'బ్రిటిష్ సేనలు వెంటనే ఖాళీచేయాలి'

ఈజిప్టుప్రధాని ప్రకటన

కైరో, ఫిబ్రవరి 17: ఈజిప్టు, సూడాను లనుంచి బ్రిటిషుసేనలు తక్షణమే ఖాళీచేసివెళ్లిపోవడం అవసరమని తాను ఐక్యరాజ్యసమితిని కోరబోతున్నానని ఈజిప్టుప్రధాని నొక్రాషీపాషా నేటి సెనెటు సమావేశంలో స్పష్టంగా ప్రకటించాడు.

ఇకమీద బ్రిటిషువారితో సంప్రతింపులు జరపడం విరమించుకోవలెనని, బ్రిటిషుసేనలు ఖాళీచేయడాన్నిగురించి ఐక్యరాజ్యసమితి ఎదుటపెట్టవలెనని వచ్చిన ప్రతిపాదనపై చర్చలో నొక్రాషీపాషా ఈ ప్రకటన చేశాడు. ఇకమీద బ్రిటనుతో రాయబారాలు జరపబోవడంలేదని ప్రధాని ఖండితంగా చెప్పాడు. (అ.అ.ప్రె.)

రిజర్వుబ్యాంకు జాతీయముకావలెను

కేంద్ర శాసనసభలో తీర్మానం

ఢిల్లీ, ఫిబ్రవరి 18: రిజర్వు బ్యాంకును ప్రభుత్వమువారు వశపరచుకొని నిర్వహించవలెనని తీర్మానమును నేడు ఢిల్లీ అసెంబ్లీలో కాజీజద్దీన్ ఖాన్‌గారు (ముస్లింలీగు) ప్రతిపాదించారు.

రాయలసీమకు బియ్యం రేషను

ఫిబ్రవరి 28 వ తేదీనుండి కడప, కర్నూలు, బళ్లారి, అనంతపూరు, చిత్తూరు, తంజావూరు, సౌత్ ఆర్కాటు జిల్లాలందు గూడా 12 ఔన్సుల బియ్యం రేషను యిచ్చుటకు ప్రభుత్వంవారు ఉత్తరువు నేరి.

పార్లమెంటరీ ఉపసంఘసభ్యులతో ప్రకాశంగారి సంప్రతింపులు

ప్రస్తుతానికి విభేదములను సర్దుకొనవలసినదని సలహా నివ్వవచ్చు

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: చెన్నరాష్ట్ర ప్రధాని శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారు ఇవ్వాళ కాంగ్రెసు పార్లమెంటరీ సబ్‌కమిటీ సభ్యులైన పండిత జవాహర్‌లాల్ నెహ్రూ సర్దార్ వల్లభాయిపటేలు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, మౌలానాఆజాద్ కలాం ఆజాద్ గార్లను కలుసుకొన్నారు. చెన్నరాష్ట్రమంత్రివర్గ వివాదం విషయమై చర్చజరిగినట్లు తెలిసింది. (అ ప్రె)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: చెన్నరాష్ట్ర ప్రధాని ప్రకాశంగారూ, ఆయన ప్రతికక్షులూ ఎవరిమట్టుకు వారు కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంవారి ఆదరాభిమానాలు కాయకష్టులు ప్రయత్నిస్తున్నారు. చెన్నరాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పక్షం నిబంధనావళి ప్రకారం ప్రధానమంత్రి ఒక్కడితో అవిశ్వాసం వెల్లడించడానికి వీలులేక పోవడము ప్రతికక్షులకున్న ప్రథమ ఆటంకమని తెలుస్తున్నది. ఆ పక్షం వ్యవహారాలలో అధిష్ఠానవర్గంవారు జోక్యం చేసుకోకుండా వుండేటట్లయితే, పార్టీ సమావేశంలోనే అంతా పరిష్కరించుకోవడానికి ప్రకాశంగారు సంసిద్ధులే నని తెలుస్తున్నది. కాని, ప్రకాశంగారు ఓడిపోతే ఫలితాలవారిని అనుభవించగా ఎన్నుకోవాలని అధిష్ఠానవర్గం కద్దనుంచి ఒక ఉత్తరువు పొందాలని ప్రతికక్షుల అభిప్రాయ పడుచున్నారు.

సర్దార్ పటేల్ నిన్నటి ఉభయపక్షాల వారు చెప్పినదీ శాంతంగా, నిశ్చలంగా తూర్చొని విన్నాడు. ఆయన మనస్సులో ఏమున్నదో ఎవరికీ బోధపడలేదు అనుకోవచ్చు.

కేంద్ర ప్రభుత్వం సంగతే అల్లడరల్లడంగా వున్న ప్రస్తుతస్థితిలో, చెన్నరాష్ట్రంలో మరొక సమస్యను సృష్టించుకొనేదుకు అధిష్ఠానవర్గం సిద్ధపడుతుందనుకోవడానికి వీలులేదు. కనుక ప్రస్తుతానికైనా విభేదాలు మాపుకొనండని ఆయా పక్షాలకు పలహా ఇవ్వడానికే అధిష్ఠానవర్గం నిర్దేశిస్తుందనవచ్చు.

పాంగ్లాంగ్ ఒడంబడిక

కామన్సు సభలో హెండర్సన్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 17: బర్మా రాజకీయ పరిస్థితి గురించి ఇంకో ప్రకటన ఏదైనా చేస్తారా అని రెజినాల్డ్ సోర్సెస్ (కార్మికపక్షం) వేసిన ప్రశ్నకు సమాధానంగా నేడు కామన్సుసభలో బర్మా ఉపకార్యదర్శియైన ఆర్థర్ హెండర్సన్ ఇలా అన్నాడు:-

లండన్లో జరిగిన ఒడంబడికను బర్మా ప్రభుత్వ కార్యవర్గం ఫిబ్రవరి 6 వ తేదీన ఆమోదించింది; అంతకుపూర్వమే ఫెడరిస్టు వ్యతిరేక పక్షమువారు కార్యవర్గం ఈ ఒడంబడికను ఆమోదించడం జరిగింది.

ఫాసిస్టు వ్యతిరేకపక్షం నుంచి ఇప్పటికి కూడా ఈవారాంతానపమా వస్తేనే లండన్ సంభాషణా ఫలితాలకు సమీక్షు చేస్తున్నవి.

ఫాసిస్ట్

WESTERN INDIA
LIFE INS. CO., LTD.,
SATARA.

The Ideal Life Office of India.

Applications Invited for Representatives on Lucrative terms.

MADRAS BRANCH:
16, Moor Street,
G. T. Madras.

టెండరు నోటీసు

బెంగాల్‌నాగపూర్ రైల్వే

1. 1-4-47 నుండి 31-3-48 తేదీ వరకు టిటిలాగర్ ఇంజనీరింగు జిల్లాలోని బి. ఎన్. రైల్వేమీది యీ క్రింది స్టేషనులలో కాలిన బొగ్గు కణికలయిటను, మరియు బూడిద ఎత్తివేయుటకును, సీలుకవరులద్వారా సీలుచేయబడిన టెండరులు పిలవబడుచున్నవి. అని బి. ఎన్. రైల్వే టిటిలాగర్, జిల్లా ఇంజనీరుగారి ఆఫీసులో 10-3-1947 మధ్యాహ్నము 12 గంటలవరకు తీసికొనబడి, అదేరోజే, అచ్చటనే బహిరంగముగా తెరవబడును.

స్టేషనులు

మహాస్మండ్	మునిగుడ
ఖారియర్ రోడ్డు	తేరువలి
కెసింగ	గూడాడ
లంజిగర్ రోడ్డు	పీతానగరము
విజయనగరము	కోటబొమ్మాలి
	దూసి

2. నగదుగా సెట్టు 1-కి మూడుఅణాలు మాత్రము చెల్లించి టిటిలాగర్ బి. ఎన్. రైల్వే, జిల్లాఇంజనీరుగారిదండి టెండరు పత్రములు, కంట్రాక్టునమరకుబడ మున్నగునవి పొందవచ్చును. టెండరుపత్రములకు చెల్లించిన సొమ్ము వాపసుచేయబడదు.

3. కిడ్డర్‌పూర్‌లోని బి. ఎన్. రైల్వే ఫైనాన్షియల్ అడ్వయిజరు అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరుగారిదగ్గరాని లేక బి. ఎన్. రైల్వేమీది ఏస్టేషనుదగ్గరనుగాని లేక నగదుగనాని 25 రూపాయలు మాత్రము ధరావతు పైకముక్రింద చెల్లించవలెను. రెండోపత్రములో డిపాజిట్టు ఏస్టేషనుకొరకు చేయబడినదీ, దనిపేరు తెలియచేయుచు సొమ్ముతోపాటు నొకయుత్తరమును గూడ స్టేషను మాస్టరు కీయవలెను. అత డిచ్చిన రసీదును చూపి టెండరును పంపవలెను.

అమ్మకము

ప్రేమ అన్ని, విదేశీయ ఫౌంటెన్ కలాలు, పెనిసిల్సు, స్టేషనరీ, సాధారణపు వస్తువులు, మిక్కిలి చవకైన ధరలకు టోకు కొనుగోలుదారులకు మాత్రము అమ్ముదును. కావలసిన డీలరులు యీక్రింది వారికి వ్రాయుడు.

M/s Zenith Typewriting Co,
(India) P. O Box No. 66 Karachi

మీ రికార్డులనుండి ఎక్కువ ఆనందము
SONGSTER
బ్యాండు చించలేదని చూడుడు.
కంట్రోలు ధరలు:

ఫ్లేట్‌నీడిల్సు	200 ల టిన	రు 1/4
బ్రాండెడికన్	100 ల టిన	రు 1/-
గోల్డెనికన్	100 ల టిన	రు 2/-

ఇండియాలో సోలేజెంట్లు:
స్కాట్ అండ్ పిక్‌స్టాన్ లిమిటెడ్.,
11, బ్రిటిష్ ఇండియాస్ట్రీట్, కలకత్తా.

కుష్ఠు * బొల్లి
వగైరా పేరుపడ్డవి. రెగ. నవాయి వైద్యులు న్యూరంటి చికిత్స; జ్యాదలాగు దుచరం. బి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి అండ్ కో. (రిజిష్టరు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

ప్రకటన

19 వ తేదీ బుధవారం మహాశివరాత్రి. మాకార్యాలయమునకు సెలవు. కనుక 20 వ తేదీ గల పత్రిక వెలువడదు.

మేనేజర్.

గంటల పంచాంగం

వ్యయ సం॥ మాఘ బ॥ చతుర్దశి
1947 సం॥ ఫిబ్రవరి 19 బుధవారం
బు॥ చతుర్దశి తె 6-28 శ్ర రా 2-22 బ. నుఖళరాత్రి.
బ॥ అమా॥ ఫిబ్రవరి 20 గురువారం
సు॥ అమావాస్య 24 0 ఘని తె 4-0 శ్రవణం ఈ 6 39 ల 8-21 బ.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ మాఘ బ॥ చతుర్దశి
బుధవారము

తటస్థవైఖరి లాభములేదు

పండిత నెహ్రూ తన రెండు ఉత్తరములందు తెలిపిన అంశములను గురించి బ్రిటిషుప్రభుత్వము తమ వైఖరిని వివరించుచూ 'ఈ వారాంతమున ఒక ప్రకటన చేయుననియు, ఈలోపల అంత్య నిర్ణయము ఏమీ చేయవలదని ఇండియామంత్రి శ్రీ నెహ్రూకు వ్రాసినట్లు ఢిల్లీ అనధికార వర్గములనుండి తెలియవచ్చినది. తాత్కాలిక ప్రభుత్వము పరిషత్తు తనకు నిర్మితమైన కార్యమును నిర్వహించవలెనని తమ కోరికను తెలుపుట తప్ప, బ్రిటిషు ప్రకటన తటస్థవైఖరినే ప్రదర్శించునని కూడ అదేవర్గములు అనుకొనుచున్నవట. ఈ వార్తకు అధికారధృవపత్రము లేక పోయినను, ఉన్నట్లే యెంచవచ్చును.

ఇండియామంత్రి విజ్ఞప్తి ననుసరించి కాంగ్రెసు వారు తమ అంత్యనిర్ణయవ్యవధిని కొద్దిరోజులు పాటు వాయిదా వేయవచ్చును. కాని ఢిల్లీవర్గములు భావించినట్లుగ బ్రిటిషుప్రభుత్వము తటస్థవైఖరిని వహింపవలచిన ఇండియామంత్రి విజ్ఞప్తికి కాంగ్రెసు తమ నిర్ణయమును వాయిదా వేయుటకు అర్థముండదు.

ముస్లిములీగు పరిషత్తును బహిష్కరించుట, ఉభయులకు అంగీకారమైన రాజ్యాంగనిర్మాణావకాశములను తీవ్రముగా భంగపరచుటయేగాక, తాత్కాలిక ప్రభుత్వములోని లీగు కాంగ్రెసుసమష్టి నిర్వహణ సాగుటకు కూడ భంగము కలుగునని లండనులో అనుకొనుచున్నట్లు రాయిటరు విలేఖరి వ్రాయుచున్నాడు.

"రాజ్యాంగనిర్మాణమునకే గాక, తాత్కాలిక ప్రభుత్వ సమష్టి నిర్వహణకు కూడ" అని అనుటవల్ల ఈ రెంటినీ వేరు వేరు సమస్యలుగా ఎంచుచున్నట్లు బోధపడుచున్నది. ఇది బ్రిటిషు ప్రభుత్వము తటస్థవైఖరి వహించుచున్నదానికి అనుగుణముగనే యున్నది. రాజప్రతినిధి కేంద్ర ప్రభుత్వమునుండి లీగును తొలగించుటకు అయిష్టముతో నున్నాడనీ, బ్రిటిషుప్రభుత్వము నకు కూడ అదే సలహా నిచ్చినాడను వదంతి కూడ ఈ భావమునకు తోడ్పడుచున్నది. తాత్కాలిక ప్రభుత్వము పరిషత్తు క్రమనియమములను నిర్వహించవలసినదని బ్రిటిషు ప్రభుత్వము తమ ప్రకటనయందు సూచించినందున, పరిషత్తు రాజ్యాంగ నిర్మాణ వ్యవహారమునకు, కేంద్ర ప్రభుత్వ సమన్వయకు ముడిపెట్టు భావము వారికి లేదనునట్లు వ్యక్తమగుచున్నది.

బ్రిటిషుప్రభుత్వము కనుక నిజముగ ఈ వైఖరి అవలంబించునా, అది వారి పూర్వవాగ్దానములను భంగపరచినట్లగును. తాత్కాలిక ప్రభుత్వమున ప్రతిష్టంభన ఏర్పడి భగ్నము కాకతప్పదు. పరిషత్తులో చేరి రాజ్యాంగనిర్మాణమునందు పాల్గొనని పక్షమున లీగును ప్రభుత్వము లోనుండనిచ్చిన కాంగ్రెసు తొలగిపోవుట తథ్యమని సర్దార్ పటేల్ నిస్పష్టముగ ప్రకటించెను. ఆయన చెప్పినట్లు "అమాత్యవర్గము నమలజరపుటకే ప్రభుత్వములో చేరిరి. కాబట్టి లీగు తన కరాచీ నిర్ణయమును మార్చుకొనవలెను లేదా ప్రభుత్వమునుండి వైదొలగవలెను." దానికి ప్రత్యామ్నాయములేదు. కాంగ్రెసు లీగువలె అక్రమపద్ధతి ననుసరించి ప్రభుత్వోద్యోగమునకు అంటిపెట్టుకొనదలచలేదు.

రాజ్యాంగనిర్మాణ పథక విషయమున ఏకీభావము లేనపుడు ఆ పథక అంతర్భాగమైన ప్రభుత్వమునందు కూడ ఏకీభావము లభ్యముకాదు. ఇది గమనించే అమాత్యపథక అంగీకారము ప్రభుత్వములో చేరుటకు మరతుగా బ్రిటిషు మంత్రి ప్రతినిధి వర్గము, రాజప్రతినిధి సూచించిరి. ఇపుడు ఆ మరతునకు విరుద్ధముగా వ్యవహరించుటకు అవకాశమును కల్పించుటకుగాను, జిన్నాగారు ప్రభుత్వమున నియమింపబడవలసిన లీగు ప్రతినిధుల పేర్లను తెలియజేయుచూ, వ్రాసిన లేఖలో అమాత్యపథకమును అంగీకరించుచున్నట్లు చెప్పలేదని లీగు అభిమానులు వాదించుచున్నారు. అనలు తాత్కాలిక ప్రభుత్వము అమాత్యపథకములో అంతర్భాగమని పథకములోనే నిర్వచింపబడలేదనుచున్నారు. పథకములో నిర్వచింపబడకపోవచ్చును గాని వారు చేసిన ప్రకటనల సంగతిని వీరు మరచినట్లున్నది! జిన్నాగారు పథకమును అంగీకరించుచున్నామని వ్రాసియుండక పోవచ్చును గాని అంగీకరించినట్లే రాజప్రతినిధియెంచెనని అనుకొనవలసి యున్నది. లేనియెడల రాజప్రతినిధి అమాత్యప్రకటనలకు విరుద్ధముగ వ్యవహరించెననవలెను. కాక ఎవ్విధముగా నైనా లీగును ప్రభుత్వములో చేర్చవలెనని తలచియుండవలెను. అది ఇపుడు లీగు వ్యూహమునకు ఉపయోగపడినది.

ప్రభుత్వములో లీగుప్రతినిధులుండుటవల్ల శాంతిభద్రతల రక్షణకు అనుకూలముగ నుండునని తలచిన అది పట్టి భ్రమయని బెంగాలు, పంజాబు ఉదంతములు స్పష్టపరచినవి. లీగు సభ్యులు బాహాటముగ పంజాబు ధిక్కార ఉద్యమమును ప్రోత్సహించుచున్నారు. కాబట్టి ఏపథక అంతర్భాగముగ తాత్కాలిక ప్రభుత్వము ఏర్పడినదో ఆ పథక నిర్వహణకు సంపూర్ణముగ తోడ్పడనే తప్ప లీగు ప్రభుత్వమున ఉండదీలు లేదు. తమ పూర్వ ప్రకటనలను గౌరవించదలచిన బ్రిటిషు ప్రభుత్వము ఈ విషయమును లీగుకు తెలియజేయవలసి యున్నది.

లారెన్సు విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

అన్నట్లు శ్రద్ధగా పరిశీలిస్తున్నారని విడిగా చెప్పనక్కరలేదు.

శ్రమల పరిస్థితిగురించి మీ అభిప్రాయ మేమిటో ప్రకటించవలసిందని బ్రిటిషు ప్రభుత్వాన్ని గట్టిగా ఒత్తిడిచేస్తున్నారు; ఇట్టి సందర్భంలో బ్రిటిషుప్రభుత్వం ఇక ఎంతోకాలం అధికారరిక్త్యా ప్రకటన చేయవలసినదోలా వాయిదా వేయలేదని కూడా నమ్మకంగా చెప్పవచ్చును.

ముస్లిం లీగు రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనకుండా గైరుహాజరవడంవల్ల పథక చక్కదనమేమో రాజ్యాంగం రచించడానికి ఉన్న అవకాశం సన్నగిలిపోవడమే కాకుండా, తాత్కాలిక ప్రభుత్వంలో కాంగ్రెసు ముస్లిం లీగుల సాహచర్యాన్నికూడా భంగం వాటిల్లకతప్పదని లండన్లో సర్వజన సామాన్యంగా గుర్తించారు.

లండను, ఫిబ్రవరి 17: పండిట్ జవహర్లాల్ నెహ్రూ వ్రాసిన లేఖను పురస్కరించుకొని తాము ఇక అవలంబించవలసిన చర్య ఏమి అన్న విషయంగురించి బ్రిటిష్ మంత్రివర్గంలో అభిప్రాయభేదం వచ్చినట్లు తనకు తోస్తున్నదని డా॥ లంక సుందరంగారు కావించిన ప్రకటన అయథార్థమని వైటింగ్ వీధిలో పదోనంబరు ఇంటి వారున్నూ, ఇంకా మరికొంతమంది ఉన్నతాధికారులున్నూ నొక్కివక్కాణించారు. భారతదేశ కార్యదర్శి లార్డు పెథిక్ లారెన్సున్నూ, వాణిజ్యశాఖామంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్సున్నూ, పండిట్ నెహ్రూ అభిప్రాయాలతో చాలవరకు ఏకీభవించారనీ, ప్రధానామాత్యుడు క్లెమెంట్ ఆట్లీ, రక్షణశాఖామంత్రి అలెగ్జాండరూ మాత్రం ఇంకా ఒక నిర్ణయానికి రాలేక సంక్లిష్టస్థితిలో ఉన్నారనీ లండనులో పదంతులు ప్రచారమౌతున్నట్లు డా॥ సుందరంగారు మిత్రరాజ్యసమితి సమావేశం నుంచి ఇంటికి తిరిగి వస్తూ కరాచీలో ప్రకటించారని ఇక్కడికి ఒకవార్త వచ్చింది. బ్రిటనులో సుందరంగారు ఎక్కువరోజులు మకాము చేయలేదనీ, కాబట్టి, సుందరంగారు ఈవ్యాఖ్యానాలకు తగినంత ఆధారమును, భోగట్టాను ఈ స్వల్ప వ్యవధిలోనే సేకరించి ఉండడానికి అవకాశం కనిపించడంలేదనీ, విషయజ్ఞులు అంటున్నారు. తనకు గుర్తున్నంత వరకూ భారతదేశం విషయంలో కార్మిక ప్రభుత్వానికి ఇంతవరకూ ఎటువంటి అభిప్రాయభేదమూ రాలేదని, భారతదేశ వ్యవహారాలలోనున్న హిత సంబంధమున్న ఒకఉన్నతాధికారి వ్యాఖ్యానించాడు.

బ్రిటిషు పార్లమెంటులో అత్యధిక సంఖ్యాకులు పండిట్ నెహ్రూ అభిప్రాయాల వైపుకే గట్టిగా మొగ్గుచున్నారని, డా॥ సుందరంగారు కావించిన సూచనపై కన్జర్వేటివ్ పార్టీలో అందరూ అనేక విధాలుగా వ్యాఖ్యానం చేశారు. బహుశా కార్మిక ఇక్షణికి చెందిన వారిలో అధిక సంఖ్యాకులు పండిట్ నెహ్రూ అభిప్రాయాలతోనే ఏకీభవిస్తారని, భారతదేశ రాజకీయ పరిస్థితిలో సన్నిహిత పరిచయమున్న కార్మిక సభ్యులు కొందరు డా॥ లంక సుందరంగారి అభిప్రాయాన్ని బలపరచారు. అయితే, మిగతా వారు మౌనం ప్రస్తుత సమస్యపై మంత్రివర్గం తన నిర్ణయమేమో తాను చేస్తుందనీ, పార్టీ వారు దానికి కట్టుబడి ఉంటారనీ, అభిప్రాయపడుతున్నారు. ముస్లిం లీగ్‌ను తాత్కాలిక ప్రభుత్వంలోని తొలగించడం కన్జర్వేటివ్ సభ్యులలో అధిక సంఖ్యాకులకు ఎట్టి పరిస్థితిలోనూ సమ్మతం కాదని, లేబర్ పార్టీ సభ్యులు స్వస్వాధారణంగా అభిప్రాయం పడుతున్నారు. అసలు ముస్లిం లీగు సభ్యులను తాత్కాలిక ప్రభుత్వంలోంచి బలవంతంగా తొలగించవలసిన పరిస్థితే వచ్చినట్లయితే, తాము అవలంబించే వైఖరి ఎలా ఉంటుందో తామే చెప్పవలసిన కార్మికపక్షానికి చెందిన కొన్నివర్గాలు అంటున్నవి.

సుందరం అభిభాషణ

కరాచి, ఫిబ్రవరి 16: ఇటీవల పండిట్ నెహ్రూ బ్రిటిషుప్రభుత్వానికి వ్రాసిన లేఖపై బ్రిటిషు మంత్రివర్గంలో చీలిక లేర్పడట్టున్నాయి. లార్డు పెథిక్ లారెన్సు, సర్ స్టాఫర్డ్ క్రిప్సు, నెహ్రూ అభిలషించిన వైఖరిని బలపరుస్తున్నారు. కాని ఎ. వి. అలెగ్జాండరు, ప్రధాని ఆట్లీ, నెహ్రూ పంపిన లేఖకు ఫలితంగా సభ్యులందిన సమస్యపట్ల యేవంథా ననుసరించాలో యిదమిత్థమైన నిర్ణయానికి యింకా రాలేదు" అని డాక్టర్ లంక సుందరంగారు అన్నారు.

"వార్లమెంటు సభ్యులలో అభిప్రాయం పండిట్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలోని అనుచర సహచరులకు చాలా అనుకూలంగా ఉంది. తాత్కాలిక ప్రభుత్వంలో నెహ్రూ అనుచర సహచరులు ఉండడానికి సంబంధించినంతవరకు, యిప్పుడు భారతరాజకీయాలలో యేర్పడ్డ విషమస్థితిని తొలగించడానికి దైవికంగా ఏర్పడిన సంఘటన యేర్పడితే తప్ప వేరుమార్గం లేదని లండను రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

వైజాంతి అసెంబ్లీ

(1-వ పేజీ తరువాయి)

విశాఖపట్నానికు అవకాశమివ్వడమనీ, నిజామ్ సంస్థాన ప్రజల వాస్తవ జీవితమునుపై ఆధారపడుచున్నదనీ, హైదరాబాదు రాజ్యాంగము బ్రిటిష్ రాజ్యాంగమునున్, భారతరాజ్యాంగమునను అనుసరింపకపోయి పక్షపాతి జాని లోక వ్యక్తిత్వమున్నదనీ, ఒకేకపు ప్రజాప్రాతినిధ్యము విషయము ఆలోచించువారి కది ఆశాభంగము కలిగించినను, అర్థవిరహితమైనదిగా కనిపించినను, వాస్తవిక పరిస్థితులను ఆలోచించువారిని, ముఖ్యముగా రాజ్యాంగ విధానమును అమలుచేయుటకు ఎన్నుకొనబడినవారికి అర్థవంతమైనదనీ, నిజామ్ సంస్థానమందలి సాంఘిక, విద్యా విషయక పరిస్థితుల కది అనుగుణమైనదనీ, ఈ పరిస్థితులను ఆధిపత్యపక్షపు యీరాకా అభివృద్ధికి మార్గము చక్కజేయుట నిజామ్ ప్రభుత్వము బాధ్యతగా చర్యలు గైకొనుచున్నదనీ రాజకీయములకు అభివృద్ధి చిన్నమార్పులపై ఆధారపడియుండునని అన్ని ప్రభుత్వములు! ఒకేసారనుగా నుండవనవరము లేదనీ, ప్రజాప్రాతినిధ్యమునకు అనేకరూపములుండవచ్చునని, ముఖ్యమైనది నిరంకుశమగు ఉత్తరవుల వల్ల ప్రభుత్వము జరుగుటకాక, చర్చలవల్ల ప్రభుత్వము జరుగుట యనిరి ప్రజాప్రతినిధ్యము న్యాయపరి పాలనమునకు రూపొందునని, ఇట్టి న్యాయపరిపాలనము హైదరాబాదులో సంపూర్ణముగ కలదనిరి.

ప్రస్తుత సమయమున ప్రజాసత్తాకము, రాష్ట్రాయత్త ప్రభుత్వము, సర్వసత్తాకారము ఎవరికి అను విషయములపై సిద్ధాంతములను యేకరువుపెట్టుట నిష్ప్రయోజనమని, ప్రజల దారిద్ర్యమును, అజ్ఞానమును పరస్పర అనుమానమును, పైమమ్యమును తొలగించు కార్యాచరణకు గడంగుటన పరమని ఇస్మాయిల్‌గారు చెప్పుచు నిజామ్ సంస్థాన ప్రజల స్వాతంత్ర్యమును అహంకారచేయ కుండా వారిస్థితి యెట్లు అభివృద్ధిచేయ వీలగునో ఈ పథవారు పరిశీలించవలసియున్నది అని నడిపిరి. హైదరాబాదు అభివృద్ధికై ప్రభుత్వ విచారణ క్రిందనున్న స్కీములను, త్వరలో అమలుజరుపుటకై రానున్న స్కీములను పర్ మీర్జా ఇస్మాయిల్ వివరించెను. ఈ రోజున హైదరాబాదు చరిత్రలో నూతన అధ్యాయము ప్రారంభమవుచున్నది అని అతడు ప్రకటించెను.

అధ్యక్షుని ప్రసంగము

ఈ రోజున మనమే రాజ్యాంగ విధానము పరిశీలించి సమాలోచనము చేయుచున్నామో ఆ రాజ్యాంగము భారతదేశమునకును, తక్కిన ప్రపంచమునకును జ్ఞాతము. హైదరాబాదు నూతన రాజ్యాంగము దేశములో పరస్పరము కలహించుచున్నట్టి వారికి రాజీ చేయగలట్టిదిగా నున్నది. ఈవిషయమున దేశవ్యాప్తమైన మతవిషయస్థాపరిష్కారమునకు యిది యొక్కటే ఆదర్శయోగ్యమైన పరిష్కారముగా కనబడుచున్నది అని హైదరాబాదు శాసనసభ్యుడు నవాబ్ మోయిన్ నవాబ్ జంగ్ బహద్దూర్ ప్రకటించెను. నిజాం సంస్థాన రాజ్యాంగ చరిత్రలో నిది గొప్ప దినమని ఆయన చెప్పెను ఈ రాజ్యాంగ విధానము ఒకవంక ప్రజల మానసములలో సరియైన ప్రజాసత్తాక భావమును కలిగించుటకును, మరియొకవంక అందరి క్షేమమునకు గాను సంస్థాన ప్రజలు ప్రభుత్వమునకు హృదయపూర్వకముగా తోడ్పడునట్లు చేయుటకుగాను పుట్టినదనిరి. సభవారి ప్రశ్నలు, గౌరవమును, అధికారములను రక్షించు పని పర్యవేక్షకుడు కృషి చేసెను. మనము ఒ డొంకలను గొంచించుకొన్నాగాని, పరస్పర సహృద్భావమున అందరము కలిసి పనిచేసినగాని హైదరాబాదు ప్రజలకు యెక్కువ మేలుచేయగలము" అని ఆయన చెప్పెను. (ఆ. ప్రె.)

ఇండో చైనా హైకమీషనర్ మార్పు

సైగాన్, ఫిబ్రవరి 17: ఇండో చైనాలో ఫ్రెంచి హైకమీషనరైన అడ్మిరల్ థీరీడి ఆర్గెలూ, సంచలనం గురించి సైగాన్‌లో పదంతులు ఎక్కువగా ఉన్నవి. క్రిందటివారం ఫ్రెంచి ప్రభుత్వానికి వివరాలు సమర్పించుటానికి ఈయనను పారిస్ వెళ్లాడు.

ఇతనిస్థానానే ఎవరినో నియమిస్తారనీ, జనరల్ ట్రెగ్నీయో, జనరల్ అల్ఫాన్జో జాయినో అవవచ్చునని అభిప్రాయం బలపడినగా ఉంది. ఉత్తర ఆఫ్రికాలో ఫ్రెంచి సైన్యాధ్యక్షులకు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ఉన్న జనరల్ లెక్లర్క్ ఈ ఉద్యోగమును స్వీకరించాడని నమ్మకంగా తెలుస్తుంది.

కరాచి, ఫిబ్రవరి 17: సింధురాష్ట్ర ప్రాథమికవిద్యా విభాగంపై ఇకమీద స్థానికసంస్థలకు ఏమిధర్మము, క్రమేయమూ వుండదనీ, ప్రభుత్వమే నిర్వహిస్తుందనీ సింధు విద్యాశాఖామంత్రి పీర్ జాదా అబ్దుల్ సత్తారుగారు ప్రకటిస్తున్నారు.

మద్రాసు మంత్రివర్గం

ఆంధ్ర శాసనసభ్యులకు రాష్ట్ర కాంగ్రెసు హెచ్చరిక

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 18: కొన్నరాష్ట్ర మంత్రివర్గాన్ని ఎదుర్కొన్న విషమపరిస్థితి, ఆంధ్ర శాసనసభ్యులలో కొందరు అసంతృప్తిని కలిగించి, గత రాత్రి ఇక్కడ జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యకర్త ప్రత్యేక సమావేశంలో చర్చకు దారితీయగా రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు యస్. జి. కంగాగారు యీ సమావేశానికి అధ్యక్షత వహించారు. 12 మంది సభ్యులు హాజరైనారు.

ప్రకాశం పంతులుగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసం ఉన్నదని ఉద్ఘాటిస్తూనూ, కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమాన్ని దీనసాగించడంలో ఆయన కనపరుస్తున్న విప్లవాత్మక సమాధి కోత్సాహానికి అభినందనలు అర్పిస్తూనూ సుదీర్ఘమైన ఒక తీర్మానం చేసినట్లు తెలియవచ్చింది.

ఆంధ్ర శాసనసభ్యులు గత పదిమాసాలలోనూ ఈ సంఘానికి ఒక్క పిర్యాదయినా చేయలేదని నిర్దేశించి చూపుతూ, ఈ నాడు ప్రకాశం గారి నాయకత్వంలో అవిశ్వాసం వెల్లడించడానికి ఉద్యుక్తులైన ఆంధ్ర శాసనసభ్యులు తాము అట్టిచర్యకు ఎందుకు పూనుకొనవలసివచ్చినదో తెలుపవలసినదని ఒక హెచ్చరికా, ఆశాసనసభ్యులు కాంగ్రెస్ అధికారుల ఆమోదం లేకుండా విశ్వాసరాహిత్యతీర్మానం ప్రతిపాదించరాదని ఒక ఉద్ఘాటనాకూడా ఆతీర్మానంలో ఉన్నట్లు తెలియవచ్చింది.

మార్పు అవసరం

అనులాపురం, ఫిబ్రవరి 17: ప్రధాని ప్రకాశంపంతులు గారి నాయకత్వంలో తమకు సంపూర్ణ విశ్వాసం ఉన్నదనీ, అయితే, ప్రజాబాహుళ్యం అసంతృప్తి వెలిపుచ్చుతూ కొందరు మంత్రులను తీసివేయవలసినదని కోరుతున్నారు కనుక మంత్రివర్గంలో మార్పు అవసరమనీ కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. లలో అధికసంఖ్యాకులు అందచేసిన మెమొరాండం మంత్రివర్గంలో మార్పు అవసరమున్న ప్రజానీకం అభీష్టానుసారంగానే ఉన్నదనీ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాన్యతులు ఎస్. జి. రంగారావు మలకీపురంలో 5 వేలమంది ప్రజ హాజరైన బహిరంగసభలో ఉద్ఘాటించినా అన్నారు.

రైతులుచిక్కులు తమకు తెలుసుననీ, ధాన్యంధరలు పెంచవలసిన ఆవశ్యకతను తాము బ్రతికానికి బోధపరిచాననీ, దుర్భిక్షపరిస్థితి ప్రధాని ఇంతవరకూ ఈవిషయంలో ఏమీ చేయలేకపోయాడనీ, ధాన్యంధరలు పెంచే విషయమై తమ కాయగేక్షుగా కృషి చేస్తామనీ రంగారావు అన్నారు. సభకు రాజోలు తాలూకా రైతుకాంగ్రెస్ అధ్యక్షుడు జక్రరాజు రామలింగరాజుగారు అధ్యక్షత వహించారు.

బెజవాడ సభలో ఆగం

బెజవాడ, ఫిబ్రవరి 17: ప్రకాశంగారి నాయకత్వంలోనూ, ప్రధానమంత్రిత్వంలోనూ విశ్వాసం వెల్లడించడానికి, స్థానిక గాంధీనగర కాంగ్రెసు సంఘం, కాంగ్రెస్ జీవనమకుల ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభ, ప్రకాశంగారి ప్రతికూలులు ఆగం మూలంగా, మధ్యలో ఆగిపోయింది ఈ సభకు బండి బుచ్చయ్య చౌదరిగారు అధ్యక్షత వహించారు. బి. ఎన్. మూర్తిగారు ప్రకాశంగారి పరిపాలనా సామర్థ్యమును గురించి ప్రశంసిస్తూ ఉపన్యసించగా, దక్షిణ భారతదేశంలో అన్నిరకాల వర్గాల గౌరవానికి పాత్రుడైన వ్యక్తికి ప్రకాశంగారొక్కరేనని అన్నారు. మూర్తిగారు ఉపన్యాసం ముగిసేసరికి, కొందరు వేదికమీదకు తోసుకువచ్చి, ప్రశ్నలు వేయడానికి ప్రయత్నించారు. గందరగోళం రేగింది. సభ మధ్యలో ఆగిపోయింది. (స్వ. వి)

భారతదేశానికి ఫ్రెంచిరాయబారి

పారిస్, ఫిబ్రవరి 17: తూర్పుయూరప్ భాగంలో ఫ్రెంచి నిదేశాంగ కార్యాలయానికి అసిస్టెంటు డైరెక్టరుగా ఉన్న హెన్రీరూ, భారత తాత్కాలిక ప్రభుత్వానికి "ఛార్జిడ్ఏఫేర్స్" (రాయబారి)గా మంత్రిత్వపు ఫాయిదాలో నియమింపబడ్డాడు. రూ త్వరలో ఇండియావస్తాడు. శాశ్వత ఫ్రెంచి విదేశాంగ కార్యాలయాన్ని భారతదేశంలో నియమించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత రాజ్యాంగం తయారుకాగానే ఈరాయబారి నియామకం జరుగుతుంది. ఇంతవరకూ బొంబాయి, కలకత్తాలలో ఫ్రెంచి కాన్సులేటులు ఈపని చేస్తున్నాయి

ఫ్రెంచిప్రభుత్వ ప్రకటన

పాండిచేరి, ఫిబ్రవరి 18: ఫ్రాన్సులో ఇండియాప్రభుత్వ రాయబారియున్నూ, భారతదేశంలో ఫ్రెంచిప్రభుత్వ రాయబారియున్నూ నియమింపబడుదురని ఫ్రెంచి ప్రభుత్వ మేడు ప్రకటించింది.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వివాదబిల్లు

సానుభూతి సమ్మెకనుకూల నిబంధన ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: కార్మిక వివాదాలదర్యాప్తు పరిష్కారానికి సంబంధించి లోగడ ప్రభుత్వ కార్మికశాఖాసభ్యుడు జగ్జీవన్‌రాం ప్రతిపాదించిన బిల్లుపై వ్యాళ్ళ కేంద్ర శాసనసభలో తిరిగి చర్చ ప్రారంభమైంది. బిల్లులో ఉదహరించిన కాలపరిమితులను తగ్గించాలని కోరుతూ, మిస్ మణిబెన్ కారా ప్రతిపాదించిన అనేక సవరణలను సభవారు త్రోసివేశారు. వాడిలాల్ లల్లూభాయి ప్రతిపాదించిన సవరణకూడా ఓటింగులో కూలిపోయింది. కాంగ్రెసు, ముస్లిం లీగుసభ్యులు సవరణకు వ్యతిరేకంగాను, కోయాజీ జహంగీర్, యూరోపియన్ వర్గీయులు అనుకూలంగాను ఓటు చేశారు లేబరు కమిషనరు యస్. సి. జోషీ సవరణను సభవారు ఆమోదించారు. కార్మిక వివాదాల పరిష్కారానికై నియోగింపబడే మధ్యవర్తిత్వసంఘంవారి రిచ్చిన తీర్పును ఉభయులూ అంగీకరించిన గడువులోగాని, అలాంటి గడువేది లేకపోతే, తీర్పును కట్టుబడి ఉండే కనీస కాలపరిమితి 6 నెలలైనా దేస్తున్నాలని యీసవరణ ఉద్దేశ్యం.

కార్మికులు సాగించే సానుభూతి, లేక రాజకీయసమ్మెలు చట్ట విరుద్ధమనని తెలుపుతూ బిల్లులో ఉదహరించకోవలసిన రద్దుచేయాలని కోరుతూ మణిబెన్ కారా ఒక సవరణను ప్రవేశపెట్టింది. దీనిని బిల్లులో చేర్చడానికి జగ్జీవన్‌రాం అంగీకరించాడు. కార్మికులు సానుభూతి సమ్మెలు, రాజకీయసమ్మెలు జరుపుకోడానికి, యీ సవరణ నామోదించడం ద్వారా వీలౌతుందని కాని సమ్మెలు సంఘానికి హానికలిగించే విషయం స్వయాహాస్మాజాల్చితే, మామూలు న్యాయచట్టాబద్ధమనుసరించి వాటిని అరికట్టడానికి ప్రభుత్వానికి అవకాశమున్నదని జగ్జీవన్‌రాం అన్నాడు. ఈ సవరణకు యూరోపియన్ వర్గసభ్యుడు గ్రిఫిత్, కోయాజీ జహంగీర్ వ్యతిరేకించారు. సవరణకు ప్రతికూలంగా మాట్లాడుతూ, దీనిని అంగీకరించే పక్షంలో, కార్మిక సమ్మెలు లేదీసి దేశంలోవస్తున్న అల్లర్లు లేదీయ పక్షపాతిని కమ్యూనిస్టు పార్టీకి మంచి అవకాశం లభిస్తుందని డా॥ జియా ఉద్దీన్ అన్నాడు.

సవరణకు అనుకూలంగా గాడ్గిల్, గురుస్వామిగారలు మాట్లాడారు. సవరణను ఆమోదించి నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, ఈ సవరణా ఆమోదానికి పండిట్ నెహ్రూయే కారణమని తాను విన్నట్లు గురుస్వామి తెలియజేశారు. ఈ సవరణను ఆమోదించినప్పుడు సభ లేవటికి వాయిదా వేయబడింది.

దేశంలో వస్త్రలోపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: ప్రస్తుతం దేశమంతటా నూలుబట్ట చాలా కరువుగా ఉందనీ, కనీసం కూలీలు కట్టుకొనే నుడ్డగూడా లభ్యంకావడంలేదనీ శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు కామర్స్ శాఖ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. సంకరకాలైన వస్త్రాలను ఉత్పత్తిచేయడానికి బహుళ మిల్లులు సాగించవచ్చు. ఎందుచేతనంటే యిలాంటి వస్త్రాలను ఉత్పత్తి చేయడం మిల్లులకు లాభదాయకంగా ఉంటుంది. ఉత్పత్తిరంగంలో యీ మార్పుకు దేశంలో వస్త్రలోపం కారణమేమో చెప్పలేము.

దేశంలో ఉత్పత్తి పడిపోవడానికి చాలా కారణాలున్నాయి. కార్మికులు పనిచేయవలసిన కాలపరిమితి 9 గంటల నుంచి

జయం! జయం! అంతటా దిగ్విజయం!



AVM వారి కళాఖండము

మనమిద్దరం

(WE TWO) (అరవము)

థియేటర్లు కేంద్రాలు:-
శ్రీలక్ష్మి.....బెజవాడ
న్యూసిటీ.....గుంటూరు
కృష్ణా.....రాజమండ్రి
పూర్ణా.....విశాఖపట్నం

డైరెక్షన్ AV.మెయ్యప్ప

T.R.మహాలింగం
K.సారంగపాణి
T.R.రామచంద్ర
T.A.జయలక్ష్మి
బేబికమల·K.R.చిల్లు

For ANDHRA & CEDED COUNTRY PADMINI PICTURES DISTRIBUTORS

అఖిలభారత ఖాదీ, స్వదేశీ ప్రదర్శనము

(నేషనల్ హైస్కూల్ ప్రాత విద్యార్థిసంఘ యాజమాన్యమున)

నేషనల్ హైస్కూల్ ఆవరణలో

(బసవన్‌గుడి, బెంగుళూరు సిటీ)

1947 ఏప్రిలు 18–వ తేదీ మొదలు, 1947 మే 8–వ తేదీవరకు

(రెండు తేదీలు కలుపుకొని)

ప్రదర్శనములో | ప్రదర్శనలు-గ్రామ పరిశ్రమలు, లలితకళలు, వినోద శాలక్షేపములు, సంగీతము, నాటకము, నృత్యము మున్నగునవి.

స్వదేశీ యుత్పత్తిదారులు వారి సరకులను ప్రదర్శించుటకు, అపూర్వావకాశము.

మీ దుకాణాలు వెంటనే బుక్‌చేసికొనుడు.

ప్రాస్పెక్టస్, వివరాలకు: కన్వీనరు,

ఆల్‌ఇండియా ఖాదీ అండ్ స్వదేశీ ఎగ్జిబిషన్, బసవన్‌గుడి, పో. బెంగుళూరు.

అనుభవహోమోపతివైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు, అనుభవ శస్త్రచికిత్సలూ వ్రాయబడినవి. ఈ గ్రంథసహాయముచే ప్రతివారు వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు. ఇయ్యది హోమోపతి వైద్య కళాశాలవారి పాఠ్యగ్రంథము. దీని వెల రు 5/-లు. ద్వితీయ ముద్రణము.

కొద్ది ప్రతులుమాత్రమే గలవు.

హోమోపతి మెడికల్ హాల్,

కింతాడ కోటపాడు పోస్టు, చోడవరం S. O. విశాఖపట్నం జిల్లా.

మద్య నిషేధము

వల్ల అనేక కుటుంబముల జీవనములు బాగుపడును.

అది యెట్లు?

ప్రతిదినము మద్యపానం
వీధి ఖర్చుపెట్టే డబ్బును
నిలవచేసికొని
నేషనల్
సేవింగ్స్ సర్టిఫికెట్లను

కొనుడు

ప్రతియొక్కరు రు 5 మొదలు రు 5000 వరకు కొనవచ్చును.

పోస్టు ఆఫీసులలో గాని గవర్నమెంటు వారిచే నియమింపబడిన అధికారము పొందిన ఏజంట్లవద్దగాని సేవింగ్సు బ్యూరోలలో గాని పొందవచ్చును.

ADS 166 N. S. 19

ఫజుల్ హక్కుకు గాంధిజి వాబు

(స్వకీయ విలేఖరి)

రాయిపుర, ఫిబ్రవరి 17: నిన్న సాయంకాలం గాంధి మహాత్ముడు రాయిపురా ఆశ్రమంలో సాయంకాల ప్రార్థన సమయమందు తాను చెప్పదలంచిన ప్రసంగమును మానవ్రత దినమగుటచేత కాగితముమీద వ్రాసియిచ్చెను. అతనివెంట తిరుగుచున్న ఒక పత్రికా విలేఖరి దానిని సభలో బెంగాలీ భాషలోనికి తర్జుమా చేసి చెప్పెను. ప్రసంగములో యీ క్రిందివిషయములు చెప్పబడెను:

ఫజ్లుల్‌హక్కుగారు ఇటీవల ఒక ఉపన్యాసమును చెప్పినట్లుగా కొన్ని పత్రికలలో ప్రకటింపబడెను. అట్టి ఉపన్యాసమును ఫజ్లుల్‌హక్కువంటివాడుచెప్పియుండునని నేను నమ్మజాలను. ఫజ్లుల్‌హక్కుగారు ఇటీవల బెంగాలురాష్ట్ర ముస్లింలీగు అధ్యక్షుడవవికి యెన్నుకోబడు నిమిత్తమై ఒక అభ్యర్థిగా నుండెనని నాకు తెలిసినది. ఇస్లాంమతమును గూర్చి నాకు హక్కులేదనియు, ఉభయమతసంఘములకు నేను ద్వేషభావములను పురికొల్పుచున్నానని యు ఫజ్లుల్‌హక్కుగారు వాదించినట్లుగా ప్రకటింపబడెను. అంతటి పెద్దవాడు అలా పల్కియుండుటని నేను నమ్మను.

నేను దక్షిణాఫ్రికానుంచి భారతదేశానికి తిరిగివచ్చినప్పటి నన్ను ఇస్లాంమతమును స్వీకరించవలసినదిగా ఫజ్లుల్ హక్కుగారు కోరినయు, అంతట నేను మహమ్మదీయుడనే అని వారికి బదులు చెప్పితిననియు అనియమయమును బహిరంగంగా ప్రకటించవలసినదని హక్కుగారు నన్ను కోరగా నేను అవిధంగా ప్రకటించుటకు నిరాకరించితిననియు ఫజ్లుల్ హక్కుగారు తమ ఉపన్యాసములో చెప్పినట్లుగా పత్రికలు ప్రకటించెను.

వారికి నాకు అటువంటి సంభాషణ జరిగినట్లుగా నా కెంతమాత్రమును జ్ఞప్తికి వచ్చుటలేదు. ప్రకటితమైన వారి ఉపన్యాసములో ఇంకా మరికొన్ని సంగతులుకలవు. కాని ఆయన అంతటివాడు అట్టివిషయములు చెప్పియుండునని నేను తలంపజాలను.

ఉపాధ్యాయులను ఆకర్షించు సమస్య

సర్ జాన్ సార్జెంటు ప్రసంగము

హైదరాబాదు, ఫిబ్రవరి 16: విద్యావిషయమున భారతదేశము నెదుర్కొనుచున్న సమస్య లన్నిటిలోను గొప్పసమస్య ఉపాధ్యాయులకు సంబంధించినదని సర్ జాన్ సార్జెంటు సికింద్రాబాదు ఉపాధ్యాయ సంఘములో ఉపన్యసించుచు చెప్పెను. తన పథకములో (సార్జెంటు విద్యాపథకము) విద్యకై చేయదలచుచున్న ఖర్చు 300 కోట్లరూపాలలో 100 కి 70 వంతులు పాధ్యాయుల జీతములకై ఉద్దేశింపబడినదని చెప్పుచు కార్యకారుడగు పరిపాలకుని దృష్టిలో జాలించినను ఉపాధ్యాయుల సమస్యయే అన్నిటికంటె ముఖ్యమైనదనెను. భారతదేశములో ఉపాధ్యాయులకు గౌరవము మెండేయైనను జీతములు మాత్రము బహుస్వల్పమని చెప్పుచు, ఉపాధ్యాయవృత్తిని ఆకర్షవంతమైనదిగా చేసినప్పుడే మనకు కావలసిన ఉపాధ్యాయులు లభ్యమగుదురనిరి. సార్జెంటు పథకములో ప్రాథమిక పాఠశాలలోపాధ్యాయుల జీతములు 30 తో ప్రారంభమై 50 తో అంతమగునని రి మన దేశములో ఉపాధ్యాయుల జీతములు ఎక్కువగా నుండుటకు బాధ్యులు ప్రజలే నని రి. పంతులవ్రతకారము విద్యాబోధ చేయవలెనని వారి వాదమును సార్జెంటు గారు విమర్శించుచు ఇట్టివారు విద్యాబోధన ప్రత్యేక యోగ్యతలు అవసరమైన వృత్తి యను విషయమును మరచుచున్నారనిరి.

ఉపాధ్యాయులుగా ప్రవేశింపగోరువారు అధమపక్షము మెట్రిక్యులేషను పరీక్షలో నుత్తీర్ణులై రెండు సంవత్సరములు విద్యాబోధలో తర్ఫీదుకావలెనని రి తన స్కీము కు ద్రవ్యము లభించినను, ఇతర అడ్డంకులు తొలగినను, భారతదేశములో విద్య అతి పరమైన శ్రమాణమునకు వచ్చుటకు ఒక తరము పట్టునని రి. ఉపాధ్యాయులు కట్టు దిట్టములు కలసంస్థనే ర్పరుచుకొని, తమ న్యాయసమ్మతమగు కోర్కెలు పమ్మెలు లేకుండా అంగీకరింపబడునంతటి బలవంతులు కావలెనని ఉద్బోధించిరి. ఇట్లు జరగవలసిన యెడల వృత్తికి కావలసిన యోగ్యతలు మాత్రమే గాక నీతి యుండవలెనని, ఉపాధ్యాయులుగా నుండ నర్హులు కాని వారిని వెడలగొట్టుధైర్యము వారి కుండవలెనని సార్జెంటుగారు చెప్పిరి. అ. ప్రె.

ఉబ్బసము

చిత్రకోట కొండమూలిక. 7-3-47 పూర్వమునాడు ఒకపొలాము తీసుకుంటే పుల్నస్థం నయమగును కాబట్టి యింగ్లీషులో వ్రాయవలెను.

Manager, SRI SEWA MANDAL, P.O. CHITRAKOT, U. P.

ధాన్యంధర పెరగదు

కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: "ప్రస్తుతం అమలులోనున్న వడ్లధర న్యాయమైనదే. అందుచేత యింకా ధరలమట్టాన్ని పెంచవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తోంది" అని భారతప్రభుత్వ ఆహారశాఖా కార్యదర్శి కె. యల్. పంజాబీ యిన్వాళ కేంద్రశాసనసభలోసమస్యాల్ లేవినప్రశ్నకు సమాధానం చెబుతూ తెలియజేశారు.

"దేశంలో వివిధప్రాంతాల్లోనూ వడ్లధర ఒక మాదిరిగా లేక రకరకాలుగా ఉన్నదన్న సంగతి ప్రభుత్వానికి తెలుసు. తూర్పు ప్రాంతంలో కొన్ని ప్రధానకేంద్రాల్లో ప్రస్తుతం అమలులోనున్న వడ్లధరలను బట్టి పరిగణించి చూస్తే యిప్పటి వడ్లధర యుద్ధాత్పూర్వధరల కన్నా మూడున్నరరెట్లు ఎక్కువగా ఉందని తెలుస్తుంది.

పోతే ధాన్యంపోగా, వ్యవసాయదారుని జీవితానికి కావలసిన అత్యవసర వస్తువులు, వంచదార, బట్టలు, ఇనుపవస్తువులు, కిరసనాయిలు మొదలగు వాటిపై ప్రభుత్వం కంట్రోలు పెట్టింది. వ్యవసాయదారునికి ప్రధానంగా కావలసిన ఒక్క చక్కెరపై మాత్రం ప్రభుత్వం కంట్రోలు నడుపుటలేదు. వడ్లధరలను నిర్ణయించే విషయంలో, వ్యవసాయదారు ఉపయోగించే నిత్యజీవితావసరవస్తువుల ధరలనుగూడా ప్రభుత్వం విచారించింది. అందుచేత ప్రస్తుతం అమలులోనున్న వడ్లధర చాలా సరళమైనదే నని, యీ ధరను పెంచవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తుంది.

బర్మానుంచి బియ్యం

గత సంవత్సరం ఏప్రిలునుంచి డిశంబరు వరకు బర్మానుంచి 1 లక్ష 90 వేల టన్నుల బియ్యం భారతదేశానికి దిగుమతి అయ్యాయనీ; 1947 జనవరి నుండి జూను నెలవరకు భారతదేశానికి దిగుమతికై 3 లక్షల 86 వేల టన్నుల బర్మా బియ్యం కేటాయించబడిందని పంజాబీ తెలియజేశారు.

ఆహారోత్పత్తి పరిశ్రమలకు ప్రభుత్వం ఏమైనా సహాయం చేయదలచిందా అని పాలివాల్ కోసిన ప్రశ్నకు, ప్రత్యుత్తరమిస్తూ, యేవిధమైన సహాయాన్ని చేయాలో ప్రభుత్వం ఆలోచిస్తోందని యింతవరకు యితమితంగానే నిర్ణయాలు జరగలేదని, ఈసందర్భంలో ఆహారోత్పత్తికి సంబంధించిన సాంకేతిక సంస్థను నెలకొల్పడానికి ప్రభుత్వం యోచిస్తోందని ఆహారశాఖా కార్యదర్శి అన్నారు.

శాంతిభద్రతలు

ప్రజల బాధ్యతను గురించి గవర్నరు ప్రసంగం

చెన్నపురి, ఫిబ్రవరి 17: ప్రభుత్వశాసనాలను మన్నించుటలోనూ, ప్రజలలో శాంతిభద్రతలను కాపాడుటలోనూ సామాన్యపౌరుని కర్తవ్యం గురించి నేడు మద్రాసు గవర్నరు సర్ ఆర్చిబాల్డు నైమధుర మనోనీలిపై సమర్పించిన పౌరసమ్మానమునకు సమాధానమిచ్చుచూ ప్రసంగించిరి.

ఇటీవల మధుర మొదలైన ప్రదేశాలలో జరిగిన కొట్లాటలు, అరాచకముల గురించి గవర్నరు ఇట్లనిరి: శాంతిభద్రతలను కాపాడుట, శాసనములను మన్నించుట కేవలం ప్రభుత్వధర్మమే కాదు. అది సామాన్య ప్రజలధర్మం. అందుకంటె ముఖ్యంగా అది ప్రజాప్రతినిధుల కర్తవ్యం. నిర్భయులై ఉండేటి ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యములను కాపాడుకొనగలరు.

తరవాత గవర్నరు హరిజన వాడలను దర్శించిరి. అచ్చట అనారోగ్య కారకములైన ప్రదేశములపల్లె ప్రజల పరిస్థితి చూచి గవర్నరు చాల విచారించిరి. ఒక గ్రామములో హరిజనులకు త్రాగుటకు నీటివసతి లేదు. అగ్రవర్ణముల వారికి గల ఒక్క బావి నీ హరిజను లుపయోగించరాదు. గ్రామ పెద్దను గవర్నరు పిలిపించి ఇకనుంచి ఆ బావి హరిజనులకు కూడా ఉపయోగ పడవలెనని చెప్పి, తత్సమయమే అగ్రవర్ణస్థులకు ఆజ్ఞ పిచేసిరి.

హరిజన వాడలలోని ప్రజల దుర్గతిని గురించి వివరంగా గ్రామ పునర్నిర్మాణ శాఖోద్యోగికి గవర్నరు చెప్పి ఇట్టి పరిస్థితులను నివారించుటకు ఏదో ఒకటి చేయవలసి యున్నది. అని హెచ్చరించిరి.

నేడు సాయంకాలం తిరుచుంగళంలో గ్రామాభ్యుదయ ప్రదర్శనను గవర్నరు చూచారి.

మధుర తిరునుల నాయకుల రాజభవనంలో గవర్నరు నేటి సాయంకాలం దర్బారు జరిపిరి.

లండన్, ఫిబ్రవరి 16: టర్కీకి ట్రూమన్ కోర్డాపకు ఇటీవల జరిగిన ఒడంబడికను టర్కీ అసెంబ్లీ గతరాత్రి ఆమోదించిందని అంకారా రేడియో నేడు ప్రకటించింది.

కార్పొరేషను గృహనిర్మాణ పథకము

గిరిగారు శంకుస్థాపన

మదరాసు, ఫిబ్రవరి 18: మధ్యతరగతి వారు నివసించుటకు వీలైన పెద్ద ఇండ్లున్న ఒక కాలనీని మద్రాసు కార్పొరేషనువారు నిర్మించదలచిరి. ఆ కాలనీకి పిఠాయ్‌నగరని పేరుపెట్టదలచిరి. దానికి పరిశ్రమలశాఖ మంత్రి వి. వి. గిరిగారు అండకరైలో నిన్నటిరోజున శంకుస్థాపనచేసిరి. మేయరు సుందరరావుపాయుడు, కమిషనరు పిఠాయిగారు, యితర ఉద్యోగులు గిరిగారిని సత్కరించి స్థలమంతా చూపి స్కీము బోధపరచిరి.

ముందుగ 100 యిండ్లు 65 చిన్నవి 1,000 చదరపు అడుగుల విస్తీర్ణంగలవి, 36 పెద్దవి 1,500 చ. అడుగులవి రూ 7,000, రూ 10,000 ఖర్చుతో కట్టదలచితిమని చెప్పిరి. పునాదులు వేయుటకు, గోడలు కట్టుటకు మున్నగు పనులకు కలుపేవారు కంట్రాక్టరులను నియమించి అతిత్వరగా కట్టించదలచితిమని, మేయరుగారు తెలిపిరి. కమిషనరు పిఠాయిగారు యీ యత్నము తలపెట్టి నందుకు వారి నభినందించి వారి పేరన కట్టనున్న యీ భవనాలకు 54 ఎకరాలు ప్రత్యేకించితిమని, 5 సం॥ లలో 1000 యిండ్లు 40 లక్షల ఖర్చుతో కట్టదలచిరని, ప్రభుత్వంవారు 8 లక్షలు ఋణమిచ్చిరి. యింకను 4 లక్షలు కోరుచున్నామని, చెప్పిరి.

గౌ॥ వి. వి. గిరిగారు సంకుస్థాపన మొనర్చి, నగరంలో యుద్ధానంతరం యిండ్లు యిబ్బంది అమితంగా నున్నందున ఆరోగ్యం చెడుననియు, యిట్టి నిర్మాణం శాస్త్రీయంగా లాభం చేయగలదని తలపెట్టినందుకు కమిషనరు కార్పొరేషనువారు అభినందనీయులని చెప్పిరి. ఇనుము, ఉక్కు సరఫరా తక్కువయి యిండ్లు యిబ్బంది చన్నరాష్ట్రంలోను ఇండియాలోనే గాక, ప్రపంచమంతట ఏర్పడిందనిరి. ప్రభుత్వం వారు స్థానికసంస్థలేగాక, పారిశ్రామిక సంస్థలు గూడ, యిండ్లు కట్టించియివ్వాలనిరి.

మదరాసు నగరంలో 1941-46 సం॥ ల మధ్య జనసంఖ్య 69% వంతు పెరిగింది. ఇండ్లుమాత్రం 1500 క్రొత్తని నిర్మాణమయినవి. అదివరకు ఒకయింట 8 మంది ఉంటే, యిపుడు 15 మంది ఉంటున్నారు. నేమలు ప్రానింగు కమిటీవారు నగరాలలో పారిశ్రామిక కేంద్రాలలో గృహనిర్మాణ విధానం ఒకటి తయారుచేసి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సహకారముతో అమలు జరపదలచిరి. అందుకు తగినధరకు విరివిగా నికరమయిన ధరకు దొరికితే, ఆస్కీము కొనసాగింప సాధ్యమగును.

ప్రభుత్వవారు ఈ యిబ్బందిని సరిచేయే, మిలిటరీ కట్టిన యిండ్లు తీసుకొని ఎట్లుపయోగించడమాయని ఆలోచిస్తున్నారు అని మంత్రిగారు చెప్పిరి.

కె. వెంకటస్వామినాయుడుగారు వందనము లర్పించుటతో భేటి ముగిసింది.

ప్రైనిడెంటు అమ్లా

హెర్ ఆయిల్స్ ఉపయోగించుడు: అది కేశములను అభివృద్ధి చేయుట గాక, పెద్దకుండ్ల పిటికి చల్లదనమును యివ్వగలదు.

టోడ్ ట్రేడింగ్ కంపెనీ,

మాన్యుఫాక్చరింగ్ పెర్ఫ్యూమర్స్:

21: తుంపింగం వీధి, సాకారుపేట – మదరాసు.

టిన్నుల్లోగాని ప్యాకెట్లలోగాని ఎప్పుడూ తాజాగా వుండును



ఎలా సిగరెట్లు

ప్యాకెట్టు 2½ అణాలు
టిన్ను 12½ అణాలు

GTC GOLDEN TOBACCO COMPANY

భారతదేశమున యిటువంటి కంపెనీలలో యిది బ్రహ్మాండమైన జాతీయ సంస్థ.

GREENS' ADVTS.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్.

మదరాసు.

అనుమతి పొందిన మూలధనము ...	రూ	1,00,00,000
జారీచేసి, చందా వేయబడిన మూలధనము	రూ	71,10,900
చెల్లించిన మూలధనము	రూ	51,67,608
రిజర్వు నిధి	రూ	1,10,000
డిపాజిట్లు	రూ	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచీలు 8 కి 6 నెలలకు రు 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు తీసుకు నడ్డీ కటు ప్రకారము అంగీకరించును.

3 నెలలు - సం॥ 2¼%
4 & 5 నెలలు - సం॥ 2½%
6 నెలలు - సం॥ 2¾%

1947 సెప్టెంబరు 30–వ తేదీ వరకు యీ డిపాజిట్టుకూడ నిలువయుంచనీయబడును.

(బోర్డు వారి అనుమతి)

ఎన్. గోపాల అయ్యర్,
సెక్రటరీ.

ఎ. వి. నిలయంవారి "లుకోరియా క్యూర్"

స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్యవంతులుగను, పతివ్రతలుగను చేయుటలో సాటిలేని దివ్యౌషధము. 90 మాత్రల ప్యాకెట్టు రు. 2-8-0. - ప్యాకింగ్ పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్యనిలయం,

రామాలాయుడు సేలు, మచిలీపట్నం.

అన్ని మందుల షాపులలో దొరుకును.

బ్రహ్మాండమైన విడుదల! ది 22-2-47 శనివారం

ప్రధానాంధ్రకేంద్రములలో

శోభనాచలవారి

డైరెక్టరు: సి. పుల్లయ్య

ఛాయ: కోట్నిస్

శబ్దం: వాల్కి

సంగీతం: దినకర్

కళ: శర్మ

తారాగణం:

* కృష్ణవేణి
* లుండలీదేవి
* రఘురామయ్య
* ఏ.వి.సుబ్బారావు
* కోటిరత్నం
* కోటేశ్వరరావు
* నారీమణి
* రేలంగి
* పంచదారి

బెజవాడ: మారుతి | రాజమండ్రి: మినర్వా | విజయనగరం: పూర్ణా | బళ్లారి: ముబారక్
గుంటూరు: రాధాకృష్ణ | కాకినాడ: మినర్వా | భీమవరం: మారుతీటాకీస్

27—2—47 బృందావనం : బందరు

(చమ్రియా రిలీస్)

గాజు లమ్మ మనిషి

"గాజులు! గాజులు" అంటూ పాడే గాజు లమ్మ శాని, కళ కనబడగానే ఆమె రంగురంగుల అమ్మకపు సామాను చట్టూ వెంటనే సాగనుకత్తెల గుంపు చేరుతుంది. ఆసక్తితో మనకు కావలసినవి కొని ఇంకను కొని ఆనందపడుటకు వేరొక చోటికి వెళుదురు.

ప్రతిచోట హామామ్‌ను వారు చూస్తారు. అది వీధులకు భాగ్యవంతులకు నత్యస్నానముయొక్క నవీనతను, శోభను జ్ఞాపకముచేయును. అందువల్ల ఇంకొక కొనుగోలు చేయుదురు.

HAMAM

India's Favourite soap

హ మా మ్

భారతదేశపుజనులకు మక్కువయైన సబ్బు

టంకో సేల్సు డిపార్టుమెంటు 19-ఎ, వాణియర్ వీధి, పోస్టు బాక్సు నెం. 31, మదరాసు.

A TATA PRODUCT

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్

రాజా బ్రాండ్ ఎలుకపిన్

10 నం॥ గ్యారంటీ

మెటల్‌పైన మందమైన బంగారుతేనను అంటించి తయారుచేయబడినవి.



ఏ నంబర్లు అయినా, డజ 1-కి రు. 6-0-0 పై కనవరచిన రిజైన్లుమాదిరి టీప్ క్వాలిటీ 3 నం॥గ్యారంటీవికూడా మావద్దవున్నవి. (బంగారు కవరుచేసినవికావు). వెల: డజ 1-కి రు 3-12-0 మాత్రమే. రు 10-0-0 లు పైన వెల్పించుకొనువారికి పోస్టేజి, ప్యాకింగ్ ఉచితము.

అర్డరును నేడే వ్రాయండి.

రాజా గోల్డు కవరింగ్ కంపెనీ,
రాజా బిల్డింగ్స్, రాజాపేట, మచిలీపట్టణం

కల్పపండిట్ ఇ. శ్రీనివాసాచారి

27 సం॥ల అనుభవముగల ఆయుర్వేద వైద్యులు

అతిమూత్రము, డి.యా, కుష్ఠు, వ్రణాదాయకల్పములందు, స్పెషలిస్టు.

శ్రీ కల్ప

అతిమూత్రమునకు సిద్ధౌషధము

30 రోజుల మందు రూ 20/-

బాబులు ఇంగ్లీషులో వ్రాయుడు

121, అన్నాపిళ్లైవీధి, జంటి. మద్రాసు

కుష్ఠు బాధలు

[illegible]



అన్నిటికంటె శ్రేష్ఠమైంది కావలెనా

అన్ని రకములలో శ్రేష్ఠమైన క్వినీన్ మీరు కోరినప్పుడెల్ల 'టబ్‌లాయిడ్' క్వినీన్ మీకు అదిగినారు గదా. ఇప్పుడైతే కొంత కాలము వరకు అది దొరకక పోవచ్చును గాని అది తిరిగి దొరికేటప్పుడు 'టబ్‌లాయిడ్' బ్రాండ్ క్వినీన్ ఎప్పటి లాగునే అన్ని విధములలో శ్రేష్ఠమైనదై యుండును.

టబ్‌లాయిడ్ క్వినీన్ బ్రాండ్

బరోజ్ వెల్‌కం అండ్ కంపెనీ, లండన్ (ఇంగ్లాండ్) అండ్ బొంబాయి

BURROUGHS WELLCOME & CO., LONDON (ENGLAND) & BOMBAY
(The Wellcome Foundation Ltd.)

సన్‌షైన్‌గ్లాక్స్



బిడ్డలను బొద్దుగా పెంచును

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు:
హెచ్. జే. ఫోస్టర్ అండ్ కో., లిమిటెడ్.
బొంబాయి, కలకత్తా, మద్రాసు, లాహోరు.

శిశువుల సంరక్షణ గురించిన పుస్తకము 4 అడాల స్టాంపులకు పంపబడును. పేరు, అడ్రసు నిండి అక్షరములతో రాయవలెనని వ్రాయుడు. హెచ్. జే. ఫోస్టర్ అండ్ కో., లిమిటెడ్. పోస్టుబాక్సు నెం. 202. బొంబాయి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T., Madras

ఉపాధ్యాయుల వేతనాలు

కొత్త స్కేళ్లనుగూర్చి ప్రభుత్వ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: మద్రాసు ప్రభుత్వమువారి కిందివి ప్రకటనను చేయుచున్నారు:

ఈ మధ్యన జరిగిన జిల్లాసూపర్వైజర్ల సమావేశములు, విద్యాశాఖ అధికారులు, విద్యాధికారులు ఉపాధ్యాయుల జీతముల విషయమును పరిగణనలోనికి తీసుకొని ప్రభుత్వమువారు ఎలిమెంటరీ ఉపాధ్యాయుల జీతస్కేలు 20-1/-30 బోర్డుకి ఉన్నవి కలవలో అయి ఉన్నది. దాన్ని చేతిపని తెలిసినవారికి రూ 30-45 అనగా రూ 25-40 చేతిపని తెలిసినవారికి అలవెన్సు రూ. 5 అనగా గ్రేడ్ మైనవారికి రూ 16 హెచ్చువరల అలవెన్సు పట్టుచున్నది. ఈ ఉపాధ్యాయులందరు శిక్షణ పొందిన ఈ రూపు అలవెన్సులు పొందవలెనని ప్రభుత్వమువారు హామీపడుచున్నారు. ఎలిమెంటరీ పాఠశాలలు గూడా సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులే ఉండవలెను అన్నవారు నాలుగూడా సెకండరీ గ్రేడు జీతరాగలవు. సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు హైస్కూలు ఎలిమెంటరీ స్కూళ్లు 25-45, సెకండరీ స్కూళ్లలో 30-50 నీటి 40 నుంచి 70 కి 45 నుంచి 75 కు పెంచడమైనది. ఇకనైతే హెచ్చువరల అలవెన్సు పోయి జీతానికి పట్టుతోంది. సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు హెచ్చువిధివ్యత్యాసాయక డెప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలు కొన్ని ఇవ్వడం ద్వారా, లేదా జిల్లా జ్యాయిస్టర్ డెప్యూటీ ఇన్‌స్పెక్టర్ల జీతం 50-70 నుంచి 60-120 దాకా పెంచడమైనది.

గవర్నమెంటు సర్వీసులో ఉన్న ఎల్ టీలకు 2 గ్రేడులు పెట్టడమైనది. 80 170, 160-240 + 5 చేతిపని అలవెన్సు. ఇంటర్ గ్రేడు 1/5 నుంచి 1/3 కు పెంచడమైనది. గజెటెడ్ ఉద్యోగాలకు ఆశించవచ్చు. లోకల్ బోర్డుల క్రింద స్కేలు 60-100 నుంచి 75-145 దాకా పెంచడమైనది. గవర్నమెంటు పాఠశాలలో పాఠ్యాంశాలు సంగతి ఈ ఈ విధ్యాయ పాఠశాలకు ఇవ్వనక్కి ఇ ఇలాగా లోకల్ బోర్డు పాఠశాలలలో ఉన్నవారికి, గూడా అవకాశము ఎవరెవరికి ఎన్ని స్థానములివ్వవలెను విషయము ప్రభుత్వమువారు రాశారు చేయుచున్నారు.

సహాయ పాఠశాలలు

స్థానిక సంస్థల క్రింద ఉన్న పాఠశాలలు మానేసి కలిసినములు సహాయపాఠశాలలు కిస్తారు వారికి ప్రభుత్వము చెప్పునది కొంత సహాయమేనియు, మిగతాది పరిపాలకకర్తలు ఇచ్చుకొనవలసియున్నదనియు దృష్టిపెట్టుచున్నాము ఇవి ప్రభుత్వ కంట్రోలు క్రింద అంతగా లేవు. అందువల్ల మిగతావారితో సమానస్కేళ్లు ఇచ్చుట సాధ్యమగునని. ఆయినను గ్రాంటులు ఉదారముగనే ఇచ్చుచున్నాము హెచ్చు ధరల అలవెన్సు ఇవ్వడానికి ఉంటుంది. అనగా సహాయ పాఠశాలల్లో అదివరకు రూ 14 పుచ్చుకుంటున్నవారు ఇప్పుడు 20 25 × 6 పుచ్చుకోగల్గుతారు. సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు రూ 18 బదులు 25 × 16 పుచ్చుకుంటారు తిరిగి 30 గూడా పొందవచ్చు.

లోకల్ బోర్డు స్కేళ్లు హైస్కూలు పాఠశాలకు ఇవ్వవలసిన శిక్షకాయబాధ్యతలు, శిక్షణ లేనివి. గవర్నమెంటువారు సహాయపాఠశాలల నిర్వాహకులకు అటులనే యివ్వవలసినదని సలహా యిచ్చినారు. అందుకుగాను ప్రత్యేక గ్రాంటు ఇచ్చెదరు. కాబట్టి జీతర్లకు, ఇతరులకు గూడా ఇప్పటికన్న హెచ్చు స్కేళ్లు నిర్ణయింపబడినవి లోకల్ బోర్డులు సహాయపాఠశాలలకు కొత్తస్కేళ్లు 1-1-47 నుంచే ఇవ్వవలసి ఉత్తర్వులు చెయ్యవన్నారు. స్థానిక సంస్థలు ఆదనపుభారం చెల్లించుకోలేకపోతే వీలైనప్పుడు తిరిగి ఇచ్చుకునేట్లుగానూ గ్రాంటు ఇస్తారు.

ఉపాధ్యాయుని పదోదాను అన్నివిధాల పెంచడానికి ప్రభుత్వమువారు యోచిస్తున్నారు. జీతాలు రిజల్లు రూ 267 లక్షలు ప్రభుత్వానికి ఖర్చవుతుంది. ఇందులో రూ 10 లక్షలు గవర్నమెంటు సంస్థలలోనివారికి, రూ 81 లక్షలు స్థానిక సంస్థల వారికి రూ 80 లక్షలు ఎలిమెంటరీ పాఠశాలలకు అగును. మళ్ళీ విశేషంవల్ల ప్రభుత్వానికి దాదాపు 17 కోట్లు పోతున్నాయన్నది గమనించగలరు. ప్రభుత్వమువారు జీతాలు హెచ్చించడంద్వారా వారుపంతును వారు పూర్తిచేసికొన్నందున ఉపాధ్యాయులు తమవంతులో సామర్థ్యాన్ని సంపూర్ణంగా ప్రదర్శించగోరుతున్నారు. జీతాలివ్వడానికి

భారతదేశ అహారం పరిస్థితులు

డా॥ రాజేంద్రప్రసాద్ సింహావలోకనము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: [illegible] రాజేంద్రప్రసాద్ గారు నేడు కేంద్రశాసన సభా సభ్యులు సమక్షములో అహారము [illegible] చేయు జీవితములో అహారపరిస్థితి [illegible] గోధుమలు, బియ్యము రిస్థితులను సమీక్షించగా సింహావలోకనము గావించిరి. ఇరవై దేశములనుండి దిగుమతి అగునని అనుకొన్నంత ధాన్యము దిగుమతి కాలేదని, ఇందువల్ల ధాన్యపుంజుల రేషనులో గోధుమల ప్రమాణము తగ్గించవలసివచ్చెనని, ఐనను దానిని ప్రస్తుత ప్రమాణము నుంచిరని ఆయన చెప్పెను. బియ్యపు పరిస్థితి చాలవరకు బాగుపడెనని వివరించి మామూలుగా యితర రాష్ట్రములకు బియ్యము ఎగుమతిచేయు మిగతా రాష్ట్రములు ఈ సంవత్సరము బియ్యము దిగుమతి చేసుకొనవలసినదని, మామూలుగా ఎగుమతి బియ్యము ఎగుమతి చేయబడ్డాయి అంతరాంతరి కరువు అల్లకల్లోలముగా వచ్చెనని ఆయన చెప్పెను.

భారతదేశమునందలి ఉత్పత్తి పై యెక్కువగా ఆధారపడవలసిన ఆవశ్యకతను విషయములను గూర్చి కమిటీ సభ్యులు ప్రస్తావించి.

ఒకానొక సమయమున గోధుమలు బియ్యము మోతాదుకు మించగా నుండుటచేత బియ్యము నతి ప్రాంతములవారికి గోధుమ, కొంత గోధుమలు తమ ప్రాంతములవారికి కొంత బియ్యము లేకపోవుట యివ్వవలసివచ్చెన బియ్యము సేకరణ ఎక్కువైన కొలది లేమనం తాబియ్యము నేయు వీలుకలదనియు, గోధుమలకొరకు మాత్రము మేలు రకపు పుట పచ్చువరకు వుండునని తెలుపబడెను.

ఈ కాలపరిస్థితులు సమీక్షలో ఒకరోజు ఆహారోత్పత్తి ప్రత్యేకి పరిశీలనని పత్రికలుగావించిన సూచనను విచారించడానికి రాజేంద్రప్రసాద్ గారు వాగ్దానము చేసిరి.

నూనెగింజల కంట్రోలు నిరర్థకమైనది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: ఆహారయోగ్యములైన నూనెలు, నూనెగింజల ధర, గవాణా కంట్రోలు సమయమై విచారించుటకు సమావేశపడిన రాష్ట్రముల, సంస్థానముల ప్రతినిధుల ఖిలో డా॥ రాజేంద్రప్రసాద్ గారు అధ్యక్షత వహించుచు దేశమునందలి నూనె పరిస్థితిని సింహావలోకనము గావించెను. ప్రస్తుత కంట్రోలు నిష్ప్రయోజనమైనదని, పరిస్థితులు చక్కబడుచలసిన సమయము వచ్చినదని ఆయన చెప్పెను. కంట్రోలు జయప్రదము కావలెనన్న మిగులురాష్ట్రములు తమ మిగులును సేకరించి కంట్రోలుధరకు లోటురాష్ట్రములకు సంపుటపరచవలసిన లోటుప్రాంతములవారు నూనెను, నూనెగింజలను తమ ప్రాంతముల వినియోగదారులకును, మిగులు ప్రాంతములయందలి ఉత్పత్తిదారులకును న్యాయముగ కలిగించుటకు తమ్మవలెనని ఆహారశాఖ ముఖ్యుడు చెప్పెను.

స్త్రీకు మంత్రులు కొందరు నిరసించి కేంద్రీకరణ పుచ్చవలెనని కోరిరి కొందరు కంట్రోలు ఎక్కువగనిది గా, ఎక్కువ సమర్థంగా అమలుచేయవలెనని కోరిరి.

దేశ ఆహారంగా ఆర్థిక స్థితి ప్రకారము వరిణమించు యెట్టి విధానము అవలంబించవలదని ఇంకొకరు [illegible] ఆహారశాఖ ప్రతినిధి యొక్క పథకాన్ని హెచ్చరించెను.

పథకానికి వల్లించిన అభిప్రాయముల నన్నింటిని బాగుగా విచారించియే నిర్ణయము చేసెదరని ఆహారశాఖ ముఖ్యుడు వారికి వాగ్దానము గావించెను. బదగా [illegible] పడుతలేదని ఆయన కోరెను. ఆ. ప్రె.

న్యూయార్కు దూది మార్కెటు

న్యూయార్కు, ఫిబ్రవరి 17:

మార్చి	33.80/33.85	మే	32.88/32.85
జూలై	31.01/31.08	అక్టోబరు	28.18/28.8
డిసెంబరు	27.34/27.85	జనవరి	27.09/27.09
మార్చి	26.84/26.94	మే	26.44/26.44.
జూలై	25.89 25.89		

మిడ్లింగ్ పోలరు 34.50

మార్చి	(గరిష్ఠధర)	33.89
	(కనిష్ఠధర)	33.61

మార్చి వాయిదా ధరలు

నేటి ప్రారంభం	రేటు	33.78
ముగింపు	రేటు	33.80

వారు ఎంత సమర్థతతో పనిచేస్తున్నారన్నదానిపైనే వారిసేవయొక్క విలువ ఆధారపడి ఉంటుంది. ఇంకా వారి హోదా హెచ్చవలంటే వారు చేసేసేవపై ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం మంచిపని చేసినందుకు జీతానికి ఉపాధ్యాయులు తమ ధర్మాన్ని నెరవేర్చుతారని తెలుస్తున్నారు.

[illegible] ప్రకటన

విశాఖపట్టణము మునిసిపాలిటీ

ఇందువలన యెల్లరకు తెలియజేయునదేమనగా: 1947-48-వ సంవత్సరమునకు మునిసిపలు మార్కెట్టు గమర్రాలకును వసూలు చేసికొను కాలము తారీకు 20-2-1947 తేదీ పగలు 1 గంటనుంచి మునిసిపల్ ఆఫీసులో బహిరంగముగ వేలము చేయబడును తత్సంబంధ వివరములు మునిసిపల్ ఆఫీసులో పొందవచ్చును.

డి. సి. బి. వెంకటరావు,
12-2 1947 కమీషనరు, ఎం. సి.
మునిసిపల్ ఆఫీసు, విశాఖపట్టణము

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా: 1947-48-వ సంవత్సరమునకు చిత్తూరు మునిసిపాలిటీయొక్క మార్కెట్టులు, సాటర్ హౌస్, బండ్లకొట్టు, బస్సు స్టాండు మొదలగువాటియొక్క గుత్తవేలము 22-2-1947 తేదీ మధ్యాహ్నము 12 గంటలకు మునిసిపల్ ఆఫీసులో బహిరంగ వేలము చేయబడును. వివరములకు కమీషనరువారికి వ్రాసుకోవలయును.

కమీషనరు,
చిత్తూరు మునిసిపాలిటీ.

అనసూయకొండమూలిక (రిజిస్టర్డు)

ఈ మహాశక్తిమంతమైన ఉబ్బసవ్యాధినివారకమూలికను 7-3-47 పూర్తిమన దొరకు మోతాదు పంపించబడును. వ్యాధి నిశ్శేషముగ నిర్మూలింపబడును.

కాబట్టి ఇంగ్లీషులో వ్రాయవలెను.
Sri Mahatma, K. Dass,
SRI SANT SEWA ASHRAM,
P. O. Chitrakot (Banda.)





[illegible] తీసికొనుము.

PEPS

విసనివారక ఆఘ్రాణ గుళికలు

ఎల్లప్పుడు దగ్గర నుంచికొనుడు.
మందు వర్తకులందరివద్ద దొరకును.

స్విట్జర్లండునుంచి సరాసరి దిగుమతి చేయబడినవి.
మా గ్లిమంస్విస్ మేడ్ సాబ్లేడులు
శ్రేష్ఠమైనవి. చెంపరు - మన్నికగలవి.
గ్రోసు 1-కి చిల్లర ధర; రు 8-8-0
5 గ్రోసులకు పైన ధర: రు 8-0-0
వివరములకు: K. P. S. SANTHANAM,
371, BIG BAZAR, TRICHINOPOLY.

కంట్రోలుధరలకు పౌంటెన్ కలాలు

అరిగిపోని పాళీలుగల సరిక్రొత్త డిజైనులో రంగు రంగుల కలాలు. యు. యస్. ఏ. తయారు. తృప్తికి పూచీ. గోల్డుప్లేటెడ్ పాళీతో వెల రు 5-8-0; సుపీరియర్ రు 8 8-0; మంచిది రు 7-12-0; 14 క్యా. సాలిడ్ గోల్డుపాళీ రు 8-8-0; మీడియం రు 10-0-0; మంచిది రు 13-8-0; ఎక్స్ట్రా గోల్డుప్లేటెడ్ పాళీ రు 0-8-0; మేలురకం రు 1-4-0; 14 క్యా. గోల్డు రు 6-0-0; పోస్టేజి 0-12-0. ఒకేసారి 100 అంతకుపై అర్డర్లకు 12½% కమిషను. ఆంగ్లములో వ్రాయుడు.

YOUNG INDIA WATCH CO., P. B. 6744 (A. P.) Calcutta.



ప్రతి జనరల్ మోటార్సు యొక్క వెన్నెముక

లారీ బాడి

మరియొక - క్రొత్త, ప్రత్యేక, జనరల్ మోటార్సువారి విశేషము. "ఆల్ స్టీల్" అండర్ బాడీ బొంబాయిలోని మా ఫ్యాక్టరీనద్ద బాడీ బిల్డింగు డివిజనులో, భారతీయ పనివారిచే తయారుచేయబడినది. తేలిక, మెత్తదనము, ఉక్కుమయము అంతా రివిట్లు కలిగిన యీ అండర్ బాడీ, దీర్ఘకాలము పనిచేయును. మిగతా వివరాలకు మీ దగ్గర గల జనరల్ మోటర్సు డీలరుకు వ్రాయుడు.

జనరల్ మోటార్సు ఇండియా లిమిటెడ్

బొంబాయిలోని మా ఫ్యాక్టరీనుండి 20 సంవత్సరములుగా, భారతదేశపు రవాణా అక్కరలను తీర్చుచున్న కంపెనీ.

General Motors India Limited
GM INDIA
SERVING INDIA'S TRANSPORT NEEDS FOR ALMOST 20 YEARS FROM OUR FACTORY IN BOMBAY